క్లుప్తంగా

సీఎం దిష్టిబొమ్మ దహనం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేన ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహ నం చేశారు. ఈసందర్భంగా టీఎన్‌వీఎస్ సంయుక్త కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడాలేనటువంటి నియంత పాల న కేసీఆర్ కొనసాగిస్తున్నారని అన్నారు. విద్యాలయాల్లో మీడియాను, విద్యార్థి సంఘాలను అనుమతిస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా లోపాలను చూపిస్తారన్న కారణంతో లోనికి రా కుండా సర్క్యులర్ జారీచేయడం సిగ్గుచేటన్నా రు. నాయకులు సాయి, కిశోర్, సాయివినోద్, అరవింద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

పోరాటాల ఫలితమే 'జీవనభృతి'



ఆర్మూర్‌టౌన్: బీడీ కార్మికుల పోరాటల ఫలితమే బీడీ కార్మికులకు, కమిషన్‌దార్లకు జీవనభృతి ప్రభుత్వం ప్రకటించందని యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్యశివాజీ అన్నారు. పట్టణంలో మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర క్యాబినెట్ ప్రకటించిన జీవనభృతి రూ. 2016 వెంటనే ఇవ్వాలన్నారు. నాయకులు గంజి రాజారాం, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో శాంతిర్యాలీ



ఆర్మూర్‌టౌన్: మణిపూర్ ఘటనను నిరసిస్తూ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. ఆర్మూర్ మండల పాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, పాస్టర్‌లు, క్రైస్తవులు ఉన్నారు.

కార్మిక గర్జనకు తరలిరండి



రుద్రూర్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఈనెల 4న ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే కార్మిక గర్జనకు బీడీ కార్మికులు తరలిరావాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన బీడీ కార్మికులతో మాట్లాడారు. కార్మిక గర్జనకు కార్మికు లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నాయకులు ముత్తన్న, శివశంకర్, శ్రీను, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై సర్వే



ఎడపల్లి(బోధన్): మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్ గ్రామంలో మంగళవారం కేంద్ర కమిటీ సభ్యుడు ఫయాజ్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంపై సర్వే నిర్వహించారు. అనంతరం ఉపాధిహామీ పనులపై పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల విషయమై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

పశువులకు టీకాలు



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న ప్రారంభించారు. వీఎల్‌వో సరస్వతి, గోపాల మిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

నందిపేట్ (ఆర్మూర్): నందిపేట్‌తోపాటు కేదారేశ్వర ఆశ్రమంలో మంగళవారం పశువులకు వ్యాధినివారణ టీకాలను పశువైద్య సిబ్బంది వేశారు. సిబ్బంది విజయ, శ్యామల, రాజేందర్, సత్యం, విజయలక్ష్మి, గోపాల్ మిత్రలు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు
- పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ



ఎడపల్లిలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు



డొంకేశ్వర్‌లో తల్లులకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ చాయచందు, అధికారులు

బోధన్: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమైనవని, వ్యాధినిరోధక శక్తి పాలలో ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక రాథోడ్, ప్రమీలా, మమత పేర్కొన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసీడీఎస్ ప్రాజెక్టు శాఖ అధ్వర్యంలో బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సిబ్బంది ఆసియా, గంగావేణి, సౌజన్య, గోపి, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు విక్టోరియా రాణి,రత్నలు పాల్గొన్నారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో ఐసీడీఎస్ అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ చాయచందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం వంటివన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్, ఏఎన్ఎం సుమలత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఉన్నారు.

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సిబ్బంది వినోద, వైద్యాధికారులు విశాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేష్, రాములు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



బోధన్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

రెంజల్(బోధన్): మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ ప్రమీలారాణి మాట్లాడుతూ.. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆయా గ్రామాల వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



వీరన్నగుట్టలో..

దేశ సమైక్యత కోసమే యూసీసీ బిల్లు

బోధన్: దేశ సమైక్యత కోసమే ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ) బిల్లు తీసుకొస్తోందని, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డిలు అన్నారు. పట్టణంలోని మేడపాటి ప్రకాష్‌రెడ్డి కార్యాలయంలో మంగళవారం యూసీసీ బిల్లుకు మద్దతుగా ముద్రించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బిల్లుకు మద్దతుగా గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నాయకులు అడ్లూరి శ్రీనివాస్, సుధాకర్ చారి, బాల్‌రాజ్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ డివిజన్ సబ్‌యూనిట్ అధికారి కలిగోట సాయి అన్నారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై ఆశలు, ఏఎన్ఎంలు అవగాహన కల్పించాలన్నారు.

ఎల్‌వోసీ అందజేత



కమ్మర్‌పల్లి: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన అనసూయ వైద్య చికిత్స కోసం మంగళవారం మంత్రి ప్రశాంత్‌రెడ్డి రూ. 2.50లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఎల్‌ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

పంచాయతీ కార్మికుల సమ్మె



మాక్లూర్‌లో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు



వర్నిలో అర్ధనగ్న ప్రదర్శనతో కార్మికుల నిరసన

మాక్లూర్/వర్ని/ఎడపల్లి(బోధన్): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, పలు మండలాల్లో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. మాక్లూర్‌లో జీపీ కార్మికులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. వర్నిలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. అలాగే ఎడపల్లిలో కార్మికులు నోటిలో వేపాకులను పెట్టుకొని నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి



బోధన్: నియోజకవర్గ ప్రతిపాదిత అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే షకీల్ కలిసి వినతిపత్రం అందించారు. సీఎం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేసీఆర్‌ను కలిశారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

వేల్పూర్: మండలంలో గత వారం కురిసిన అతిభారీ వర్షానికి దెబ్బతిన్న రహదారులకు ఆ ర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. వర్షాలకు పచ్చలనడ్కుడ, పడగల్, వేల్పూ ర్, జాన్కంపేట్ చెరువులు తెగిపోయాయి. ఈ చెరువుల నుంచి వరద ప్రవాహంతో పచ్చలనడ్కుడ వద్ద ఆర్మూర్– భీమ్‌గల్ ప్రధాన రహదారి, జాన్కంపేట్ చెరువు వద్ద మూలమలుపు రోడ్డు, వేల్పూర్, అంక్సాపూర్ రహదారి, సాహెబ్‌పేట్ రోడ్డు, వెంకటాపూర్ కోమన్‌పల్లి గ్రామాల రోడ్డు, పోచంపల్లి, రామన్నపేట్ రహదారులు, లక్కోర వద్ద 63 నంబరు జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిన్నాయి. మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు రోడ్లు తెగిపోయిన చోట మొరం పోసి రాకపోకలు పునరుద్ధరిస్తున్నారు.

ఆధ్యాత్మికం..

- ఘనంగా సీత్లా పండుగ



మాక్లూర్: మండలంలోని మాణిక్‌భండార్‌తండాలో మంగళవారం గిరిజనులు సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా గోధుమ మొలకలను యువతులు ఊరేగింపుగా జగదాంబ ఆలయం వరకు వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు.

- హనుమాన్ ఆలయంలో అన్నదానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్‌నగర్ హనుమాన్ ఆలయంలో మంగళవారం క్షత్రీయ సమాజ్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. అంతకుముందు భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- వైభవంగా సత్యనారాయణ వ్రతాలు



రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అధిక శ్రావణ మాస పౌర్ణమి పురస్కారించుకుని టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. పరిషత్ ఆర్గనైజర్ సీతారామ చంద్రమూర్తి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో ప్రతినెల పౌర్ణమి రోజు ఒక్కో మండలంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేస్తున్నట్టు వెల్లడించారు.

ఈవీఎం ఓటింగ్‌పై అవగాహన

డొంకేశ్వర్(ఆర్మూర్): ఈవీఎం ద్వారా ఓటు ఎలా వేయాలో ప్రజలకు తెలుపడానికి జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ప్రచార రథం మంగళవారం డొంకేశ్వర్ మండలంలో పర్యటించింది. తొండాకూర్, దత్తాపూర్, నికాల్‌పూర్, మారంపల్లి గ్రామాల్లో ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించారు. ఓటు వేయగానే ఎవరికి వేశామో చూసేందుకు వీవీ ప్యాట్ నుంచి వచ్చే రసీదు గురించి వివరించారు. ఈవీఎం ద్వారా పలువురు ప్రజలు డమ్మీ ఓటును వేసి పరిశీలించారు.

మాక్లూర్ మండలంలో..

మాక్లూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ శంకర్ సమావేశం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి తహసీల్దార్ తెలిపారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవడానికి అన్ని పార్టీలు సహకరించాలన్నారు. నాయకులు వెంకటేశ్, సంతోష్, సురేష్, ప్రేమ్‌లు పాల్గొన్నారు.



తొండాకూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సంక్షిప్తం

విద్యార్థులకు వైద్య పరీక్షలు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే పలు సూచనలు చేశారు. వైద్యులు మమత, సంతోష్, సూపర్‌వైజర్ సురేందర్ ఉన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో జీపీ పాలకవర్గ నాయకులు ఇంటింటికీ ఆరు మొక్కలను పంపిణీ చేశారు. సర్పంచ్ మంగ్లారం పోశన్న, సెక్రెటరీ చింత మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మిర్దాపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఉప సర్పంచ్ సొడ మదువర్మ కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్మికుడు చిట్యాల రాజేష్ ఇటీవలన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి మంగళవారం మున్సిపల్ అధ్యక్షుడు బాబురావు, తోటి కార్మికులు రూ.10వేల సాయాన్ని అందజేశారు.

రుద్రూర్: పోతంగల్‌కు చెందిన భాను బేగం కుమార్తె చికిత్స కోసం మంగళవారం రూ. పదివేల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ చైర్మన్ యలమంచిలి శ్రీనివాస్ రావ్ అందజేశారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దంత వైద్య నిపుణుడు అనిల్ పడాల్ మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను వితరణ చేశారు. సర్పంచ్ రాజేశ్వర్, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

రెంజల్(బోధన్): రెంజల్‌లో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 35వ రోజు కొనసాగాయి. గణేశ్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవీపేట/నందిపేట్: బీడీ కమీషన్‌దారులకు జీవనభృతి చెల్లిస్తామని కేటీఆర్ ప్రకటించడంతో వివిధ బీడీ కంపెనీల కమీషన్‌దారులు మంగళవారం నవీపేట్, నందిపేట్ మండలకేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీడీ కమీషన్‌దారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నందిపేట్: మండలంలోని కుద్వాన్‌పూర్, కంఠం గ్రామాలలో రైతులు మంగళవారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, క్షీరాభిషేకం నిర్వహించినట్లు రైతులు తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో వరదబాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ ఎర్ల రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోధన్ ఆర్డీవోకు సన్మానం

బోధన్: నూతనంగా వచ్చిన బోధన్ ఆర్డీవో రాజాగౌడ్‌ను మంగళవారం చందూర్ సింగిల్ విండో చైర్మన్ ప్యారం అశోక్ కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, సన్మానించారు. మండల నాయకులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఉప్లూర్‌లో పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి: జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని ఉప్లూర్‌లో వరదలతో దెబ్బతిన్న పొలాలను మంగళవారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. రైతుల కష్టాలు తెలుసుకోవడానికి కనీసం ఏరియల్ సర్వే నిర్వహించకుండా సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో పార్టీని విస్తరించడానికి సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 20 వేలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రవీందర్, దేవేందర్, రాజేశ్వర్‌రెడ్డి, నాగేష్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల అవగాహన రాహిత్యం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కమ్మర్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్పెషల్ అసిస్టెన్స్ ఫండ్ విషయంలో బీఆర్‌ఎస్ నాయకులు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని కమ్మర్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు కట్ట సంజీవ్‌కుమార్ విమర్శించారు. కమ్మర్‌పల్లిలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి స్పెషల్ అసిస్టెన్స్ ఫండ్ కింద రూ. 5221 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఈ విషయంపై ఎంపీ అరవింద్ పూర్తి ఆధారాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. అయినప్పటికీ బీఆర్‌ఎస్ నాయకులు నిధులు, రుణం రూపంలో అన్ని రాష్ట్రాలకు ఇచ్చిన విధంగానే మన రాష్ట్రానికి ఇచ్చారని అవగాహన రాహిత్యంతో ప్రజలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిధుల అవకతవకలపై, అలాగే డబుల్ బెడ్రూం ఇళ్లపై విచారణ జరిపించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు ఎంపీ అరవింద్ ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. నాయకులు కుంట భూమారెడ్డి, చింత హన్మంతు, చింత ప్రవీణ్‌కుమార్, మల్లేష్ యాదవ్, సంత లింగారెడ్డి, అరుణ్, దేవేందర్, కొత్వాల్ క్రాంతి, సర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8నుంచి దేశవ్యాప్త నిరసనలు

మాక్లూర్: కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 8, 9 తేదీలలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య వెల్లడించారు. మండలంలోని మాణిక్‌భండార్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలను ముందుకు తెస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాల్సిన సమయం ఏర్పడిందన్నారు. నిరసన కార్యక్రమాలకు కార్మికులు విజయవంతం చేయాలన్నారు. నాయకులు శివరాజు, దుడ్డు గంగాధర్, సాయి, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఎడపల్లి(బోధన్): మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఎల్లమ్మ మందిర నిర్మాణానికి గ్రామానికి చెందిన హనుమంత్‌రెడ్డి రూ.1,01,116 విరాళాన్ని సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్‌కు మంగళవారం అందజేశారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్రం దిష్టిబొమ్మ దహనం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సీపీఐ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో అల్లర్లు సృష్టిస్తూ కుల, మతపరమైన రాజకీయాలు చేస్తున్న బీజేపీని ప్రజలు వ్యతిరేకించాలన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసకాండను కేంద్రం అరికట్టాలన్నారు. నాయకులు లక్ష్మన్, మౌలానా, వినయ్, నగేష్, జావేద్, శ్రీకాంత్, షేక్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సంబురాలు



వేల్పూర్‌లో సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న కార్మికులు



ఆర్మూర్‌లో..



బోధన్‌లో..

వేల్పూర్/ఆర్మూర్‌టౌన్/బోధన్/వర్ని: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం ఆర్మూర్, బోధన్ డిపోల్లో, వర్ని, వేల్పూర్ మండల కేంద్రాల్లో వారు సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుతూ సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీసు కళాజాత



బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పోలీస్ కళాజాతా నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఏఎస్సై రాజేశ్వర్, కళాజాత బృంద సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – బేబి – 11.00, 6.20
ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) – 2.30
రాఖి జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహనీ (హిందీ) – 9.50

స్క్రీన్-2 – బ్రో (తెలుగు) – 10.50, 1.45, 4.40, 7.35, 10.30

స్క్రీన్-3 – బ్రో (తెలుగు) – 10.20, 1.15, 4.10, 7.05, 10.00

స్క్రీన్-4 – బ్రో (తెలుగు) – 9.10, 12.05, 6.35, 9.30
రాఖి జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహనీ (హిందీ) – 3.00

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 8328191021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899